

RKF వారి

వనసుందరి

మాటలు, పాటలు ... ఆరుద్ర

పరమేశ్వరి రిలీజ్.

★ వనసుందరి ★

—: కథాసంగ్రహము :—

మాణిక్యాలరావుగారు ఒక ఘరానా పెద్దమనిషి. తన స్వార్థం కోసం డబ్బుకోసం ఏపని చేయటానికైనా వెనుకాడడు. అందుకోసం ఆయన చేతిలో ఒక రౌడీముఠా వుంది. భార్య చనిపోవడంచేత కూతురు పుష్పను ఎంతో గారాబంతో పెంచుతున్నాడు.

వాసు, మాణిక్యాలరావుగారి మేనల్లుడు. గవర్నమెంటు ఉద్యోగి. నీతి నిజాయితీలు కలవాడు. చిన్నప్పటినుండి పుష్పకు వాసు అంటే ఎంతో యిష్టం. అది క్రమక్రమంగా ప్రేమగా మారింది. అది మాణిక్యాలరావుకూ యిష్టమే. మేనల్లుడు వాసు అల్లుడయిన తరువాత తన దుష్టతంత్రాలకు ఎలాగోలా ఉపయోగపడతాడని ఆయన ఆశ. కాని వాసుకు మాత్రం పుష్పను పెళ్ళి చేసుకోవాలని ఏకోశానా లేదు.

మాణిక్యాలరావు అనుచరుడు బ్రహ్మయ్యను పోలీసులు అరెస్టు చేస్తారు. కోర్టువారు శిక్షవిధించిన అనంతరం పోలీసులు వేరే ఒక చోటకు తీసుకువెళ్తుంటే దారిలో కారు ఆగిపోయినందువలన బ్రహ్మయ్య, అతనితోవున్న ఇంకొక ఖైదీ తప్పించుకు పారిపోతారు. ఈ విషయమై పోలీసు అధికారుల దర్యాప్తు తీవ్రంగా జరుగుతూ వుంటుంది.

బ్రహ్మయ్య, అతని తోడుదొంగ ఇద్దరూకలసి సంగల్వ ద్వీపానికి పారిపోతారు. అచ్చటి ప్రజలు చాలా అమాయకులు. ఎవరో ఒకర్ని గురుదేవ్‌గా చేసి ఆయన ఆజ్ఞను పాలించటం వారికి ఆచారం. బ్రహ్మయ్య అక్కడకు చేరుకునేసరికి వారి గురుదేవ్ చనిపోతాడు. కాబోయే గురుదేవ్‌ని బ్రహ్మయ్య తన అనుచరులతో చంపించి, మాయోపాయాలు పన్ని తననే ఆ ద్వీపవాసులు, గురుదేవ్‌గా పూజించేటట్లు చేసుకుంటాడు.

ఇంతలో వాసుకూడా సంగల్వ ద్వీపానికి బదిలీ అవుతాడు తన చెల్లెలు రాధమ్మతో సహా అక్కడికే వెళ్ళివుంటాడు ఒకనాడు ఆ దళపతి కూతురు, చిన్ని స్నానంచేయటానికని నదిలో దూకుతుంది. సమీపంలోనే వున్న వాసు ఎవరో స్త్రీ ఆత్మహత్య చేసుకొనటానికి నదిలో దూకిందేమో ననుకుని తానుకూడా నదిలో దుమికి, చిన్నిని

రక్షించబోతాడు. దళపతి అనుచరులు అనుమానించి వాసుని పట్టుకుని బంధించబోతారు. కాని దళపతి కుమారుడు పాపయ్య వచ్చి నిజం తెలుసుకుని వాసుకు క్షమాపణ చెపుతాడు. తనతండ్రికి వాసును పరిచయం చేస్తాడు ఈ సంఘటనతో వాసుకు, చిన్నికి స్నేహం గాఢంగా ఏర్పడి ప్రేమగా మారిపోతుంది. ఇరువురూ వివాహం చేసుకుందా మనుకుంటారు. ఇలాగే వాసు చెల్లెలు రాధమ్మ, పాపయ్యా కూడా ఒకర్నొకరు ప్రేమించుకుంటారు.

అక్కడ మాణిక్యాలరావు ఇంట్లో ఒక సి. ఐ. డి., నౌకరు వేషంతో ప్రవేశించి గంగడనే పేరుతో వ్యవహరిస్తుంటాడు. మాణిక్యాలరావు గుట్టుమట్టులన్నీ తెలుసుకుంటూ వుంటాడు.

గురుదేవ్ వేషంలోవున్న బ్రహ్మయ్య కన్ను దళపతి కూతురు చిన్నిపై పడుతుంది ఎలాగైనాసరే చిన్ని తనదాన్నిగా చేసుకోవాలని కుట్ర పన్నుతాడు. వాసు, చిన్నిల వివాహానికి ఎన్నో ఆటంకాలు కల్పిస్తాడు. కాని వాటిని వారు విజయవంతంగా అధిగమించటం చేత, చేసేదిలేక వాసును హతమార్చటానికి కుట్ర పన్నుతాడు.

తన మేనల్లుడు వాసు, చిన్ని అనే అమ్మాయిని పెళ్ళిచేసుకోబోతున్నాడని విని మాణిక్యాలరావు కూతురు పుష్పతోసహా సంగల్వ ద్వీపానికి వస్తాడు. తన కూతుర్ని వివాహం చేసుకోమని వాసుని ప్రాధేయపడతాడు. కాని వాసు అంగీకరించడు. అంతటితో వాసుపై పగతీర్చుకోవాలని తన అనుచరులకు మాణిక్యాలరావు వాసును చంపమని ఆజ్ఞయిస్తాడు. వాసుపై దుష్ప్రచారం చేయిస్తాడు. దళపతి అనుమానించి తనకూతుర్ని వాసుకు యివ్వటానికి నిరాకరిస్తాడు.

ఇదే అదననుకుని బ్రహ్మయ్య చిన్నిని ఒక రహస్య స్థలంలో బంధిస్తాడు. వాసుకోసం పుష్ప వస్తుంది... చిన్నిని రక్షించటానికని వాసు వస్తాడు... మాణిక్యాలరావును పట్టుకొనటానికి సి. ఐ. డి. పోలీసులతో వస్తాడు... ఇంతలో బ్రహ్మయ్యపై అచటి ప్రజలు ఎదురు తిరుగుతారు... పుష్ప ఏమౌతుంది ?... వాసు, చిన్ని వివాహం చేసుకుంటారా ?... మాణిక్యాలరావును, బ్రహ్మయ్యను పోలీసులు పట్టుకుంటారా ?... మొదలగు విషయాలు వెండితెరపై చూడండి.

★

★ పాటలు ★

రచన : ఆరుద్ర　　పాట నెం. 1　　పాడినవారు : పి. బి. శ్రీనివాస్

ఏలభాయీ పరిహాసం
జైలు కెళితే అవమానం
అర్థమైతే గుణపాఠం　　॥ఏలభాయీ॥
జగమున పుటకవల్ల ఘోరదండన
గొప్పవాళ్ళ కత్తిపోటు అసలు దండన
వసుధయందు మనిషి బ్రతుకు మొదటి దండన　　॥ఏలభాయీ॥
కేడీలకు ముంజేతుల బంధనాలట, సజనుల
కాయములకు సంకెళ్లు వేయబడునట
దేవుని దండనకే తిరుగులేదట, చెరకు
తరలు ఖైది ముఖముపైన నవ్వుతారట　　॥ఏలభాయీ॥
నీతిమార్గ వర్తులకూ నెమ్మదికల్ల
నేరగాళ్ళ బ్రతుకులో శాంతియెడిల్ల
రేలు పగలు పాటుపడుము నౌఖరివల్ల
సుఖములేదు దుఃఖమొకటె మనిషికి ఎల్ల　　॥ఏలభాయీ॥

రచన : ఆరుద్ర　　పాట నెం. 2　　పాడినవారు : అప్పారావు

టోపీని ఏస్తవా సుఖవాసి
ఏమారి పోతివా పరదేశి
రోజంతా కలవాళ్ళకి తిరునాళ్ళంట
ఆళ్ళు, కారుమీద ఊరేగుతూ పోతారంట
రైతు భుజముపై పన్నుల భారం శుద్ధ
రంగేళి మెడలోన పువ్వుల హారం　　॥టోపీని॥
పితలాటం నేర్చి నోళ్ళు పుటతారంట
చాల సత్తికాలపాళ్ళ కడుపు కొడతారంట
నీ, కన్నుకప్పు విద్యనేర్చి చెడతారంట　　॥టోపీని॥
నాలుక్కు నోరుకు కొద్ది దూరం, అబ్బో
నడతకు కోతలకు గొప్పదూరం
కోవిలకు కొలనుకు కొద్ది దూరం, ఈడి
గుణాలకు పూజలకు గొప్ప దూరం　　॥టోపీని॥

రచన : ఆరుద్ర　　పాట నెం 3　　పాడినవారు : రామచంద్రరావు

కలలందే కాపురము — మన వొంటరి జీవితము
తెలియని పొలతిని మరచిపోవడము — వన్నెకాడి వశమా ॥కల॥
పూచిన మార్గాన — కాచిన జవరాలు
భావముల మురిపించి — పరిమళమే వెదజిమ్మె
స్వప్నాన ప్రేమించి — పిలిచిన దొక పూబోణి
వలపుల ఎదమీద — జవ్వని తానెవరా? ॥కల॥
వనమందున మసలే వివిధ జీవకోటి
వలపు ప్రేయసిని వీడి మనగలవా
మగతగా కాచుకొనే మరులనే దోచుకొనే
మదిలో దాచుకొనే ప్రియతమా రావేవే ॥కల॥

రచన : ఆరుద్ర　　పాట నెం. 4　　పాడినవారు : వసంత

ప్రేయసినివే కాదా అందగాడా — కనిపించ రారాదా ఆశతీరా
ముట్టుకొన నా ఒడలు — మురిసిపోతిని
కట్టెదుట కనబడితే — కరిగిపోతిని
కలలోన వేడి కలియమని వలచీ
వలపించే జతగాడా హృదయమిదే ॥ప్రేయ॥
రమ్మంటూ ఎవరో పిలిచితిరా, మనసు
ఇమ్మంటూ నేనే అడిగితినా
నే దాచుకొనినా నామనసే, దోచి
దోబూచులాడితివి న్యాయమిదా ॥ప్రేయ॥
కాంతునికి దూరమవ హృదయం అదిరెను
చెంతకునే చనగానే సిగ్గుకలిగెను
వింతవరలు నాలో కుసుమించినవి, వగల
హంతకారినీ కాపీ రమ్మనవా? ॥ప్రేయ॥

పాట నెం. 5

రచన : ఆరుద్ర　　పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి అండ్ కమల

కళ్ళ మెరుపులు — చేతి బెళుకులు
కవిత పలుకు కను మెరసి మెరసి నునుసిగ్గులు

ఆశల్ని ఆవరిస్తే చదివేము – చదివి
అందాల కులుకులే గొలిపేము
బాసల్ని చేసి జతగా కూడేము – పెళ్లి
శాసించే గురుపాదం కొలిచేము
అందరిని నడిపేది అధికారం
కొందరిని చెడిపేది ఉపకారం
ఒకసారే దొరికేది ఇరు
హృదయాల కలిపేను అనురాగం
రమణీయమైనది తొలి వలపు
రారాదు అధికారి అటువైపు
ఒకసారే గుంచేసి విరితూపు – ఇరు
హృదయాల కలిపేను కనుచూపు

పాట నెం. 6

రచన : ఆరుద్ర పాడినవారు : రామచంద్రరావు & ఎల్. ఆర్. ఈశ్వరి

అతడు : మనసుపడితే సరసకువచ్చా
బిడియ పడితే ఇంకేమిటే
ఆమె : మనసుపడితే హృదయమ్మిచ్చా
కొదమ వయసూ నీదే సుమా
అతడు : తలపులొకటై కలసి పోదుమా
వలపుల తలచీ పరవశింతుమా
నాదము గీతము పలికి చూడుమా
అమృతము నామది నిండెనుమా ॥మనసు॥
ఆమె : పరువపు నవ్వే కులికినది – అరుదగు సొంపుల నించినది
ఇరువురి కలలూ వెలిగె సుమా
వరములు కరముల నిండెనుమా ॥మనసు॥
అతడు : మమతలు పూవుల మాలికలు
మురిపెము లొలికెడు కానుకలు
ఆమె : చెక్కిలి ఎరుపై చెలగె సుమా, మన
చెలిమియె వెలుగై నిలచె సుమా ॥మనసు॥

పాట నెం. 7

రచన : ఆరుద్ర   పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి అండ్ కమల

బాలవూ భూపాలుని కూనవూ
త్యాగభరిత వేగమై రాగమై సాగవే
పుణ్యప్రేమ శీలముచే - పువ్వులగును జ్వాలలే
భామినుల పరువ నిలుపువే నడువవే ॥బా॥
కలికి మనసు మార్చకుము - గరిమితోను మెలుగుము
కన్యలు, నీ ప్రేమవల్ల - గర్వపడగ సాగుము
నిలకడగా నీ మనము - శోధనలు ఓర్చగా
నిష్కళంక ప్రేమచిహ్నమై నిలువవే ॥బా॥

పాట నెం. 8

రచన : ఆరుద్ర   పాడినవారు : రామచంద్రరావు అండ్ జానకి

పగలు వెలుగు జాబిలి రాక - భానుడెంతో మారెనట
భానుడనువుగ భూమికి దిగితే - పద్మిని మది చెదిరే ॥పగలు॥
మరుల మధువే ప్రవహించు - మదిని నిండి చెలి మురిపించు
మగువ చంద్రవదనము గాంచి-మనసు సంద్రం పొంగునిదే ॥పగ॥
పర్వతరాజై చెలుడే నిలువ - వలపు వాగునై ప్రవహిస్తా
యవ్వన జలధి చెలుడే తాగు - అమృతమొలికే శశినౌతా ॥పగ॥
సొంపుగ కలిగెను భావనలే - ఇంపుగ మదిలో వలపూరె
మనమార కలలా తిరిగెదమూ - తనివితీరగా విహరిద్దాం ॥పగ॥

పాట నెం. 9

రచన : ఆరుద్ర   పాడినవారు : ఎస్ జానకి

నీలోని కలలే తరగవట అవి - ఈరోజు మారి చిత్రవధ
మంగళ తోరణ వేదికలా - మంగళ వాద్యాల ఘోషలట
చెలువుని ప్రేయసి చేరదట - స్వప్నాలేలా కనుట
కమ్మని పాటల ఆడి నటించి - అద్భుత సీమల ఆశలు రేగె
తలపులు వాసివాడు వేళలు దే - చెలుని తలంచ తరుణమిదే.

— శుభం —

★ నటీనటులు ★

ఆనంద్, రాజశ్రీ, యమ్. ఆర్. రాధ, పుష్పలత
ముత్తులక్ష్మి వి. కె. రామస్వామి, టి. ఆర్. నటరాజన్
కళావతి, ఇందిర మొదలగువారు నటించిరి.

నేపథ్య గాయకులు :
పి. బి. శ్రీనివాస్, పి. యస్. రామచంద్రరావు, అప్పారావు,
యస్. జానకి, యల్. ఆర్. ఈశ్వరి, కమల, వసంత.

మాటలు - పాటలు	ఆరుద్ర
సంగీతం	మారెళ్ళ
ఎడిటింగ్	ఈరంకి శర్మ
ఎడిటింగ్ అసిస్టెంటు	చక్కా సుబ్రహ్మణ్యం
ఫొటోగ్రఫీ	డి. యస్. గుడరుతుల్లా
సౌండ్	కన్నన్ (రేవతి)
డ్యాన్సులు	సంపత్ కుమార్, చిన్నిలాల్
స్టంటు	స్వామినాధన్
సెట్టింగులు	కుట్టి ఆచారి
స్టూడియో	రత్నా, సేలం

దర్శకత్వం : యస్. రాజేంద్రన్

విడుదల

పరమేశ్వరీ ఫిలిమ్స్ (ప్రైవేట్) లిమిటెడ్,
గాంధీనగరం :: విజయవాడ-3.

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-3 (ఫోన్ : 1062)